క్లుప్తంగా

భువనగిరి రోటరీ క్లబ్‌కు అవార్డు

భువనగిరి : భువనగిరి రోటరీ క్లబ్‌కు బెస్ట్ క్లబ్ అవార్డు లభించింది. ఈ నెల 16న భద్రాచలంలో జరిగిన రాష్ట్ర స్థాయి అవార్డు ప్రదానోత్సవంలో 2023–24 సంవత్సరానికి రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరికి 7అవార్డులు లభించాయి. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పడమటి జగన్మోహన్ రెడ్డి, ఆగేశ్వర్‌రావులు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లబ్ ద్వారా అందించిన సేవల వల్ల అవార్డులు రావడం జరిగిందన్నారు. బెస్ట్ క్లబ్ అవార్డు రావడంతో క్లబ్ బాధ్యత మరింతగా పెరిగిందని చెప్పారు. రాబోయే కాలంలో క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలందిస్తామని వారు తెలిపారు.

బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

భువనగిరి రూరల్ : హన్మాపురం నుంచి అనంతారం, తాజ్‌పూర్ గ్రామాల వరకు ధ్వంసమైన బీటీ రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం హన్మాపురం గ్రామశాఖ ఆధ్వర్యంలో గుంతలుపడిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి మోటె ఎల్లయ్య, సహాయ కార్యదర్శి బండి శ్రీను, దయ్యాల మల్లేశం, తోటకూరి నాగరాజు, గణేష్, కుసుమ మదు, సత్తిరెడ్డి, చంద్రయ్య, బాలయ్య, శ్రీను, సంజీవ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

భువనగిరిటౌన్: యాదగిరిగుట్టలో రేపటి నుంచి జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి దళిత హక్కుల పోరాట సమితి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ కోరారు. సోమవారం భువనగిరిలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కూనం నేని సాంబశివ రావు,సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో దయాకర్, ఎల్లంకి మహేష్ ఉన్నారు.

ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న దుబ్బ రామకృష్ణ

వలిగొండ : వరంగల్‌లో జూలై 7న జరుగనున్న మాదిగల ఆత్మ గౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ కోరారు. సోమవారం మండలం కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరంగల్‌లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతుకు ఎమ్మార్పీ శ్రేణులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సందెల శ్రీనివాస్ మాదిగ, యాకర్ నరసింహారావు మాదిగ, ఇటుకల దేవేందర్ మాదిగ, బాల నరసింహ మాదిగ, జాంగిర్ మాదిగ, పాముకుంట్ల బసవయ్య మాదిగ, భిక్షపతి మాదిగ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న తిరుమల రమేష్

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలంలోని రామాజీపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కోటగిరి పోచయ్య కుటుంబానికి మాజీ సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్ సోమవారం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్

అడ్డగూడూరు : అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ పెండెల భారతమ్మ భర్త ఎల్లయ్య మృతిచెందాడు. సోమవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఎల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.25 వేలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ పాల్గొన్నారు.

భువనగిరిలో భారీ వర్షం

- జలమయమైన ప్రధాన రహదారులు
- ఇబ్బందులు ఎదుర్కొన్న వాహనదారులు



భువనగిరి : రాంనగర్ వద్ద కురుస్తున్న వర్షం



పోచంపల్లి : రహదారిపై నిలిచిన వర్షపు నీరు



భువనగిరి : జలమయమైన నల్లగొండ రోడ్డు

భువనగిరి : భువనగిరి పట్టణంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సుమారు 30 నిమిషాల పాటు ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో పట్టణంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి.జగదేవ్‌పూర్ చౌరస్తా నుంచి వినాయక చౌరస్తా వరకు నది ప్రవాహం తలపించేలా వరద నీరు ప్రవహించింది. నల్లగొండ రోడ్డు మార్గంలో జంఖానగూడెం చౌరస్తా వద్ద రోడ్డు మీదుగా వరద నీరు ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. నల్లగొండ చౌరస్తా సమీపంలోని రాంనగర్ వద్ద భారీగా వరద నీరుప్రవహించింది. ప్రధాన నాలాలు నదిని తలపించేలా వరద నీటితో ప్రవహించాయి. కుమ్మరివాడ, హౌజింగ్‌బోర్డు కాలనీలోని లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు.

పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లిలో సోమవారం సాయంత్రం వర్షం దంచి కొట్టింది. గంట పాటు కురిసిన వర్షానికి పట్టణకేంద్రంలోని ప్రధాన రహదారి, వీధులన్నీ జలమయం అయ్యాయి. స్థానిక సాయిరాం థియేటర్ వద్ద మెయిన్‌రోడ్డు పై వర్షపు నీరు నిలిచి రోడ్డు మడుగైంది. దాంతో మెయిన్ రోడ్డుపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే 10వ వార్డులోని గాంధీనగర్‌లో వర్షపునీరు డ్రెయినేజీలకు చేరడంతో షేక్ జహంగీర్ ఇంటి సమీపంలో ఔట్‌లెట్ లేని కారణంగా డ్రెయినేజీ పొంగిపొర్లింది. దాంతో ఈ వీధిలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందిపడ్డారు. వెంటనే ఔట్‌లెట్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు.

అమ్మవారి ఆశీస్సులతో ఆలేరును అభివృద్ధి చేస్తాం



బీర్ల అయిలయ్యకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ నిర్వాహకులు

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్) : దుర్గామాత ఆశీస్సులతో ఆలేరు మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో జరుగుతున్న దుర్గామాత వార్షికోత్సవంలో సోమవారం ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు అమ్మవారి చిత్రపటాన్ని విప్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొలుపుల హరినాథ్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

వస్త్ర నిల్వలను కొనుగోలు చేయించాలి

చౌటుప్పల్ : చేనేత సహకార సంఘాల్లో పేరుకుపోయిన వస్త్ర నిల్వలను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించాలని చేనేత నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. చేనేత సంఘాల బకాయిలను టెస్కో ద్వారా ఇప్పించాలని, రుణమాఫీ చేయాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం మూలంగా చేనేత సంఘాలు కోలుకోలేని స్థితికి చేరాయని, ప్రజా ప్రభుత్వం అండగా నిలిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దివంగత సీఎం వైఎస్. రాజశేఖర్‌రెడ్డిచే 350కోట్ల రూపాయల రుణమాఫీ చేయించిన విధంగా ప్రస్తుతం కూడా మాఫీ చేయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, కొయ్యలగూడెం సంఘం అధ్యక్షుడు గడ్డం జయశంకర్, పోచంపల్లి మాజీ అధ్యక్షుడు భారత వాసుదేవ్, తడక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి వేడుకలు



బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న మహిళలు



వేడుకకు హాజరైన మాజీ మంత్రులు హరీష్‌రావు, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు

మోటకొండూర్: మోటకొండూర్ మండల కేంద్రంలో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం హోమంతో మొదలైన పండుగ గ్రామ ఆడపడుచులు ఇంటి నుంచి బిందెలతో నీళ్లు తీసుకువచ్చి పోయటంతో ముగిసింది. వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునితామహేందర్ రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, పల్లె రవికుమార్ గౌడ్, సుధగాని హరిశంకర్‌గౌడ్, ఎర్రోల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, ఎంపీటీసీ బుగ్గ పద్మ శ్రీశైలం, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, సంజీవరెడ్డి, బొట్ల యాదయ్య, భాస్కరుణి రఘునాథరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాజాపేట : 2009-10 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

రాజాపేట: మండలంలోని బొందుగుల ఉన్నత పాఠశాలకు చెందిన 2009–10 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సోమవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు చెప్పిన గురువులను శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గురువులు వేణుగోపాల్, వెంకన్న, సంజీవులు, సుకన్య, ఉషారాణి పాల్గొన్నారు.



ఆలేరు మండలం శారాజీపేటలో వేదికపై 2007-08 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007–08 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పోరెడ్డి రంగయ్య, ఉమాదేవి, ఉపాధ్యాయులు జంగయ్య, ప్రభాకర్ రెడ్డి, మనోజ్ కుమార్, నాగేందర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు బదహారన్ రెడ్డి, సంధ్యారాణి, విజయలక్ష్మి, కిష్టయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన

రాజాపేట: ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని రఘునాథపురం, రాజాపేట గ్రామాల్లో సోమవారం భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని పురవీధుల్లో ఏకనామంతో భజనలు చేస్తూ ఆలయాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులతోపాటు భక్తులు సామల భాస్కర్, బొద్దుల వెంకటేశం, బాబూరావ్, బల్ల దామోర్, నంగునరి రాజేశ్వర్, నాళ్ల శేఖర్, సోమరాజు, బోగ జ్ఞానేందర్, శ్రీను, శేఖర్, రాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

భువనగిరి క్రైం : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన భువనగిరిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భువనగిరి పట్టణానికి చెందిన బీమరి చందు ప్రిన్స్ చౌరస్తా నుంచి హైదరాబాద్ చౌరస్తాకు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బస్సు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు.అతడిని భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ అరవింద్ కుమార్ తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

భువనగిరి రూరల్ : బీఆర్ఎస్ పార్టీ నాయకులు ర్యాకల శ్రీనివాస్ సొంత నిధులు రూ.32 వేలతో మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలోని మసీదుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఆయనకు ముస్లింలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఓరుగంటి రమేష్ గౌడ్, ఎస్‌కె అహ్మద్, ఎస్‌కె యాకూబ్, రజావలి, రషీద్, కరీం, బాష, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా అర్బన్‌బ్యాంకు ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న తడక రమేశ్

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌కు ఈ నెల 21న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సోమవారం బ్యాంకు చైర్మన్ రేస్‌లో ఉన్న తడక రమేశ్, కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, సూరెపల్లి రమేశ్‌లు ప్యానెల్‌ను ఏర్పాటు చేసుకొని ఓటర్లను కలిసి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం 9 మంది డైరెక్టర్ల స్థానాలకు గాను మొత్తం 27 మంది అభ్యర్థులు పోటీపడుతున్న విషయం తెలిసిందే. అలాగే 2,301 మంది ఓటర్లు ఉన్నారు. బ్యాంకు ఎన్నికలు రాజకీయ ఎన్నికలను తలపించేలా అభ్యర్థులు కరపత్రాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, ఇటు సోషల్‌మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్



యాదగిరిగుట్ట : మత పెద్దలకు శుభాకాంక్షలు చెబుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



భువనగిరి : శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి



ఆలేరు : మాట్లాడుతున్న విప్ బీర్ల అయిలయ్య



సంస్థాన్ నారాయణపురం : శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు



చౌటుప్పల్ : బక్రీద్ ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



బొమ్మలరామారం : మర్యాల ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మోత్కూరు : పాలడుగులో ముస్లింలకు స్వీట్లు తినిపిస్తున్న సీపీఎం నాయకులు



మోటకొండూర్‌లో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు



భూదాన్‌పోచంపల్లి : నమాజులో పాల్గొన్న ముస్లింలు



వలిగొండ : ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మెదక్‌లో ముస్లింలపై జరిగిన దాడిని నిరసిస్తూ భువనగిరిలో నల్లబ్యాడ్జీలు పెట్టుకుని ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఆత్మకూరు(ఎం) : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ సర్పంచ్ నగేష్



రాజాపేట : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



గుండాల: ప్రార్థన చేస్తున్న ముస్లింలు



రామన్నపేట: బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు